విశాలాంధ్ర కృష్ణా జిల్లా

కృష్ణాజిల్లా స్థాయి క్రీడా పోటీలకు మొవ్వ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

జూనియర్ విభాగంలో కబడ్డీ విద్యార్థులు

విశాలాంధ్ర-కూచిపూడి: మండల కేంద్రమైన మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా విద్యార్థులు త్వరలో జరగనున్న కృష్ణా జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పామర్రు నియోజక వర్గం. ఈ ఎంపికలు శనివారం నాడు పామర్రు లోని శ్రీ కంచర్ల రామారావు జిల్లా పరిషత్.హై స్కూల్ లో ఎస్ .జి. ఎఫ్. ఆధ్వర్యంలో జరిగాయని ఆదివారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకట శ్రీధర్ విలేకరులకు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా టీములకు ఎంపికైన తమ పాఠశాల విద్యార్థులు వివరాలను వెల్లడించారు. అండర్ 17 విభాగంలో కబడ్డీ పోటీలకు బి బాజీ బాబు, బి సాల్మన్ రాజులు, అండర్ 14 విభాగంలో కబడ్డీ పోటీలలో ఎన్ గౌరీ శంకర్, డీ చైతన్య బాబులు, ఎంపికైనట్లు పేర్కొన్నారు. అలాగే అండర్ 17 త్రో బాల్ విభాగంలో అఖిల్ కుమార్, నాగేశ్వరరావు, రవి కుమార్., అండర్ 17 విభాగంలోని టెన్నికాయిట్ పోటీలకు ఎస్. సందీప్, బి. దుర్గాప్రసాద్ లుఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వివరించారు. కాగా జిల్లా స్థాయికి ఎంపికైన నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని విద్యార్థులను ఆయా పాఠశాల పీఈటీలు అభినందించారు.

గాలులకు పడిపోయిన వరి పొలాలు

- భయాందోళనలో రైతులు

కారకంపాడులో పడిపోయిన వరి పొలాలు

విశాలాంధ్ర-కూచిపూడి: ఇటీవల వేస్తున్న గాలులకు మొవ్వ మండలంలోని పలు గ్రామాలలో వరి పైరు నేలకొరిగింది. సుంకు మీద ఉండి పాలు పోసుకుంటున్న ఈ తరుణంలో పొలాలు పడిపో వడంతో రైతులు భయాందో ళనలు వెల్లడి చేస్తున్నారు. నవంబర్ నెల అంటేనే రైతులు వెన్నులో చలి పుడుతుంది. 1977 వ సంవత్సరం నుంచి ఇంచుమించుగాఏటా నవంబర్ నెలలో గాలులు, వర్షాలు ,తుఫాను లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించటమే దీనికి కారణం. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో తెగుళ్ల లేకుండా వరిపైరు, ఈనినకంకెలు కూడా బాగా ఉందని రైతులు సంబరపడుతున్న సమయంలో ఈ విధమైన సంఘటనలు వారిని కుంగ తీస్తోంది. అదేవిధంగా ఇంచుమించుగా ఈ సమయంలో వర్షాలు ఏదో టైములో పడుతుండడం తో వరి కంకెలో మానుగాయి వచ్చే ప్రమాదం ఉందని రైతులు బెంబేలెత్తుతున్నారు. మండలంలోని 21 గ్రామాలలో ముందంజగా నాటిన ఎం టి యు 1061 రకం పలుచోట్ల పడిపోయింది. పాలు పోసుకుంటున్న ఈతరుణంలో తప్ప వచ్చే అవకాశాలు ఉంటాయనే ఆందోళనతో రైతులు భయభ్రాంతులవుతున్నారు.

పెదముత్తేవిలో కాకర్ల గోపీచంద్ వర్ధంతి

గోపీచంద్ స్థూపానికి పూలమాలలు వేసిన నాయకులు

విశాలాంధ్ర-కూచిపూడి: భారత కమ్యూనిస్టు పార్టీ నిన్నటి తరం సీనియర్ నేత, దివి ఏరియా సీపీఐ మాజీ కార్యదర్శి కామ్రేడ్ కాకర్ల గోపీచంద్ పదవ వర్ధంతి పెదముత్తేవి గ్రామంలో జరిగాయి. ఆయన కుమారుడైన పామర్రు నియోజకవర్గ సీపీఐ కార్యవర్గ సభ్యులు కాకర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్ధంతి వేడుకలకు పార్టీలకతీతంగా పలువురు నేతలు పాల్గొనడమే కాకుండా మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి, పెనమలూరు మండలాల నుంచి కూడా పలువురు నేతలు హాజరై నివాళులర్పించారు. పార్టీ పతాకాన్ని కృష్ణాజిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి టీ. తాతయ్య ఆవిష్కరించగా, గోపీచంద్ స్థూపానికి సీనియర్ కామ్రేడ్ నారా బాబురావు పూలదండ వేశారు. అలాగే పలువురు నేతలు ఆయన స్తూపానికి పూలదండలు వేసి నినాదాలతో లాల్ సలాం అర్పించారు. అదేవిధంగా సమీపంలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి ఆదిశేషు, సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి కే. శివరామ ప్రసాద్, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు విగ్రహానికి లింగమనేని రామలింగేశ్వరరావు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వ్యక్తులు కాకర్ల గోపీచంద్ పలు భూపోరాటాలలో పాల్గొని పార్టీకి చేసిన సేవలను కొనియాడుతూ అవి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, పామర్రు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి దగాని సంగీతరావు, జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి కోసూరు వెంకట అప్పారావు, విజయవాడ 9వ డివిజన్ సీపీఐ కార్యదర్శి పరుచూరిఅజయ్ కుమార్, నియోజవర్గ సహాయకార్యదర్శి చందోలు నాగేశ్వరరావు, అవనిగడ్డ నియోజకవర్గ నాయకులు రావి బాబురావు, చిన్న కళ్ళేపల్లి సర్పంచ్ గుత్తికొండ రాము, పార్టీ నాయకులు పెదపూడి వెంకటేశ్వరరావు, బోరుకాటి నరసింహారాజు, దళపతిరావు వెంకట రామరాజు, కొండా నాగేశ్వరరావు, మోదుమూడి సద్గుణ రావు, ప్రాజర్ల మెహరాలి,సుబ్బరాజు, మోతుకూరి అరుణ్ కుమార్ తదితరులతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొని నివాళులర్పించారు.

సంకల్ప యాత్రకు ఐదేళ్లు : ఎంపీపీ

వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర - బంటుమిల్లి : గత ప్రభుత్వంలో ప్రజా సమస్యల పై పోరాటం చేస్తూ వైఎస్ జగన్ మోహనరెడ్డి చేపట్టిన సంకల్ప యాత్ర ఆదిఎ ారం నాటికి 5 సం వత్సరాలు పూర్తిచేసు కున్న సంద ర్భంగా వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు మలిశెట్టి రాజబాబు అధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ఆనందోత్సవాలతో కేక్‌కట్ చేసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి ఘననివాళులర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్యతిథిగా పాల్గొన్న బంటుమిల్లి ఎంపిపి వెలివెల చినబాబు మాట్లడుతూ గత టిడిపి ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కోంటున్న సమయంలో నేను సైతం అంటు అడుగు ముందుకు వేసి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రజ సంకల్ప యాత్రకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఒడిమె చిన్నరి బాబు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు ,మల్లేశ్వరం మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు పొలదుగుల బాబురావు ,కందుల నాగేశ్వరరావు ,మన్నే బుజ్జి ,ఎంపిటిసి పెపెటీ వీరబాబు ,మండల బిసి సెల్ అధ్యక్షులు బొమ్మిడి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

జిల్లా జడ్జి అరుణా సారిక

లబ్ధిదారులకు మెగాచెక్ అందిస్తున్న జిల్లా జడ్జి అరుణా సారిక

విశాలాంధ్ర-మచిలీపట్నం: న్యాయసేవా అధికార సంస్థ ద్వారా చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు న్యాయం సహాయం అందిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జిల్లా జడ్జి అరుణా సారిక అన్నారు. సల్సా పథకం 2015 గురించి ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ, కృష్ణాజిల్లా యంత్రాంగం సం యుక్త ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధి,కార సంస్థల ఆదేశాల మేరకు నూతన తరహా న్యాయసేవల శిబిరాన్ని మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహిం చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎ.పద్మ సంస్థ సేవలను వివరించారు. ఈ సంద ర్భంగా మొదటి అదనపు న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు మాట్లాడుతూ న్యాయాన్ని ధిక్కరించే అధికారం ఎవరికి లేదని, పేదవారికి లీగల్ రైట్స్‌పై అవగా హన కల్పించేందుకు ఉచితంగా న్యాయసహాయం పొందేందుకు వీలుగా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో న్యాయసేవా సదన్ సంస్థను ఏర్పాటు చేశామన్నారు. న్యాయవాదులు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పేదలకు సేవలు అందించాలని పిలుపునిచ్చారు. సేవలకు అర్హులైన వారు, కక్షిదారులు పైసా ఖర్చు చేసుకోకుండా ఉచిత సేవలు పొందాలని కోరారు. అందుకు న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. దేశంలో ప్రతి మహిళకు ఎస్సీ, ఎస్టీలకు, కార్మికులకు, దివ్యాంగులకు న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని పెట్టుకునే హక్కు ఉందన్నారు. ఆర్టికల్ 39-ఎ ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం పొందే హక్కు కల్పించిందన్నారు.

ఇది పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో 1995లో న్యాయ సేవాధికార సంస్థను ఏర్పాటు చేసి విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉచిత న్యాయ సేవలు పొందగోరే వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. ప్రతి జిల్లాలో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం ఉందన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తలిదండ్రుల సంరక్షణ, జన్మనిచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. జిల్లా ఎడిషనల్ ఎస్పీ ఎస్.వి.రామాం జనేయులు మాట్లాడుతూ పేదవారుగా పుట్టడం శాపం కాదని, ఏ ప్రయత్నం చేయకుండా నిరుపేదలుగా జీవితాంతం మిగిలిపోవడం దారుణమన్నారు. వృద్ధులు అంటే అపార అనుభవం, మేధస్సుకు రిజర్వాయర్ వంటివారని పోల్చారు. రాజ్యాంగంలో పొందుపరచిన 14, 15 అధికరణం అందరూ సమానమే అని సూచిస్తుందన్నారు. 21వ అధికరణం ప్రకారం జీవించే హక్కు అందరికి ఉందన్నారు. మహిళల కోసం దిశా చట్టం వచ్చిందని, దిశా యాప్ ద్వారా ఆపదలో ఉన్న వారిని తక్షణమే కాపాడే సేవలు తమ శాఖలో అందుబాటులో ఉన్నాయన్నారు. సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ వయోవృద్ధులు వారికి న్యాయసహాయం గురించి వివరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.వి.వరం రాజులు మాట్లాడుతూ పేదరిక నిర్మూలన పథకాలు అర్హులందరు అందిపుచ్చుకోవాలన్నారు. 2006లో పారా లీగల్ వలంటీర్ వ్యవస్థ వచ్చిందని, వలంటీర్లతో సమస్య చెప్పుకుని తద్వారా న్యాయసహాయం కోరవచ్చన్నారు. ప్రభుత్వ పథకాల గురించి డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎస్.వి.కె.ప్రసాద్, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి రాంకుమార్, మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ వివరించారు. గిరిజన సంక్షేమ శాఖ 8మందికి ఒక్కొక్కరికి రూ.63వేల చొప్పున మొత్తం రూ.5.04 లక్షలు మెగా చెక్కును లబ్ధిదారులకు అందించారు. లీగల్ సర్వీసెస్ క్యాంపు మాడ్యుల్‌లో భాగంగా ప్రభుత్వ స్టాళ్ళను ఆయా శాఖల అధికారులు ఏర్పాటు చేశారు. న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయసేవలను వివరిస్తూ ఒక స్టాల్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలు, వికలాంగ సంక్షేమ శాఖ, రెవెన్యూ, డిఎంఅండ్‌హెచ్‌వో హెల్త్‌క్యాంపు గురించి స్టాళ్ళను ఏర్పాటు చేశారు.

విద్యకు పేదరికం అడ్డుకాకూడదు: బొండాడ

విశాలాంధ్ర-అవనిగడ్డ : విద్యకు పేదరికం అడ్డుకాకూడదని, సామాజిక అభివృద్ధికి విద్య ప్రధానమని ప్రముఖ పారిశ్రామికవేత్త బొండాడ రాఘవేంద్రరావు అన్నారు. విజయవాడకు చెందిన రాయల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఆదివారం పంపిణీ చేశారు. స్థానిక ఏ వన్ మార్ట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బొండాడ మాట్లాడుతూ పేదవారుగా పుట్టినా పట్టుదల, నిర్విరామ కృషితో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని, సమాజంలో ఉన్నత విద్యావంతులు కావడానికి పేదరికం అడ్డు కాకూడదని అన్నారు.అందుకొరకు ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ల ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాయల్ సర్వీస్ ట్రస్టు చైర్మన్ పేటేటి పుల్లయ్య మాట్లాడుతూ 2017 లో విజయవాడలో ప్రారంభించబడిన రాయల్ సర్వీస్ ట్రస్టు సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు, వివిధ పోటీ పరీక్షలకు అవసరమైన ఉచిత శిక్షణాకేంద్రాలను, ఉచిత వసతితో సహా ఏర్పాటుచేసి, వారిని ఉత్తమ ఉద్యోగులుగా తయారు చేయడమేనని ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశమనితెలిపారు. కార్యక్రమంలో ప్రతిభావంతులైన పేద విద్యార్థులైన బీటెక్ విద్యార్థులకు రూ.10వేలు, డిగ్రీ విద్యార్థులకు రూ.8వేలు, టెన్త్ ఇంటర్ వారికి రూ5వేల చొప్పున 34 మంది విద్యార్థులకు రూ.2.51లక్షలు అందచేసారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు రాఘవేంద్రరావును ఘనం గా సత్కరించారు. పుల్రచివర గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి భోగాది రమా దేవి , గ్రామ పెద్దలతో సహా విచ్చేసి గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన రాఘవేంద్రరావు సేవలను కొనియాడుతూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రాయల్ క్లబ్ అధ్యక్షులు యర్రం శెట్టి శివరామకృష్ణ, రాయల్ క్లబ్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుంకర కృష్ణ, భోగాది సుబ్రహ్మణ్యేశ్వర రావు కొండవీటి ఈశ్వరరావు, సింహాద్రి రామలింగేశ్వరరావు,రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు వంగర శేషగిరిరావు, విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

అశ్రునయనాలతో సజ్జా రాజేష్ అంత్యక్రియలు

విశాలాంధ్ర - చల్లపల్లి : చల్లపల్లి మాజీ సర్పంచ్ రైతు ప్రముఖులు సజ్జా వెంకటేశ్వర రావు ద్వితీయ కుమారుడు సజ్జా రాజేష్ పార్థీవదేహానికి అశ్రు నయనాల మధ్య అంత్యక్రియలు ముగిశాయి. ఇటీవల అమెరికాలో హఠాన్మరణం చెందిన రాజేష్ పార్థీవదేహన్ని చల్లపల్లి సజ్జా వారి బజారు లోని స్వగృహనికి ఆదివారం తెల్లవారుజామున తీసుకువచ్చారు. తెలంగాణా రాష్ట్రం సిర్పూర్ కాగజ్ నగర్ ఎంఎల్ఎ కోనేరు కోనప్ప ,మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణరావు ,మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ , అవనిగడ్డ ఎంఎల్ఎ సింహాద్రి రమేష్ బాబు ,దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, పామర్రు టిడిపి ఇన్ చార్జి వర్ల కుమార్ రాజా తదితర అధికార అనధికార ప్రముఖులు రాజేష్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.పుత్రశోకంతో ఉన్న మాజీ సర్పంచ్ సజ్జా వెంకటేశ్వర రావు ను ఆయన సోదరుడు టిడిపి నేత సజ్జా చలపతిరావుతో పాటు కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించారు.అనంతరం అధిక సంఖ్యలో ప్రజలు వెంటరాగా రాజేష్ అంతిమయాత్ర ఘనంగా కొనసాగింది.చల్లపల్లి శివారు గంగులవారి పాలెం సమీపంలోని సజ్జా వారి వ్యవసాయ క్షేత్రంలో బంధుమిత్రులు ,అభిమానుల అశ్రునయనాల మధ్య హిందూ సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు.

వాకర్స్ అసోసియేషన్ కార్తీక వనసమారాదన

విశాలాంధ్ర- గన్నవరం : గన్నవరం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా ఉత్సాహంగా ఉల్లాసంగా వనభోజన కార్యక్రమం నిర్వహించారు. వాకర్స్‌అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాలకృష్ణమూర్తి చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు బాలబాలి క లకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావు దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కార్యక్రమం ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగింది. వాకర్ అసోసియేషన్ వారు చేస్తున్నసామాజిక సేవా కార్యక్రమాలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న పలువురు నీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలకృష్ణమూర్తి సత్కరించారు. ఈ కార్యక్రమంలో. గన్నవారాం సర్పంచి నిడమర్తి సౌజన్య నాగేశ్వరవు, టిఎస్ఆర్ కే ప్రసాద్. గంప సాంబశివరావు జయరాజు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

భూమి శిస్తు చెల్లించినా.. జమ చేయని గ్రామ సచివాలయాలు

-జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి

విశాలాంధ్ర -ఘంటసాల : రైతులు భూమి శిస్తు చెల్లించినా , నమోదు చేయకుండా , రైతులను బాకీ దారులుగా గ్రామ సచివాలయాలు ఇస్తున్నాయని జెడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ ఆవేదన ఇటీవలనే గ్రామ రెవిన్యూ అధికారుల నుండి భూమి శిస్తు బాధ్యత , గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ లకు అప్పగించారు . ఘంటసాల సచివాలయ పరిధిలో షుమారు 500 మంది రైతులు లో 450 మంది పైగా భూమిశిస్తు చెల్లించినా, అందరినీ బాకీ దారులుగా చూపిస్తున్నారన్నారు గ్రామ రెవిన్యూ అధికారులు దగ్గర వున్న వివరాలు నమోదు చేయకుండా చెల్లించిన రైతులను బాకీ దారులు చేయడం చాలా దారుణం అని విచారం వ్యక్తం చేశారు. ఇదే మాదిరిగా నియోజకవర్గంలో ఘంటసాల మండలంలో , దేవరకోట సచివాలయం , చల్లపల్లి మండలం లోని ,లక్ష్మీపురం సచివాలయంలో ఇంకా జిల్లాలోని పలు చోట్ల కొంత మంది రైతులను గ్రామ సచివాలయం పంపించి పరిశీలన చేయడం జరిగిందని. ఎక్కువ సచివాలయాలలో ఇదే పరిస్థితి గా ఉండటం దురదృష్టకరమన్నారు. రెవిన్యూ డిపార్ట్మెంట్ , గ్రామ సచివాలయ వ్యవస్థ మధ్యలో జరిగిని పొరపాట్లుతో రైతులను ఇబ్బంది పడుతున్నారని , గౌరనీయులైన కలెక్టర్ స్పందించి వెంటనే తగిన విచారణ చేయించి భూమిశిస్తు కట్టిన రైతుల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని, మరోమారు ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ను, రెవెన్యూ అధికారులు కోరారు. ఆయనతోపాటు గొర్రెపాటి విద్యార్థి ట్రస్ట్ కోశాధికారి గొరిపాటి చంద్రశేఖర్రావు పాల్గొన్నారు.

ప్రజాసంకల్పయాత్ర చారిత్రక అధ్యాయం

-వైఎస్సార్సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర- అవనిగడ్డ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ళ క్రితం చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర చారిత్రక అధ్యాయమని వైఎస్సార్సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయం వద్ద ప్రజాసంకల్పయాత్రకు ఐదేళ్ళు పూర్తయిన సందర్భంగా ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కేక్ ను ఏర్పాటు చేసి అధికార ప్రతినిధి వెంకటేశ్వరరావుతో పాటు ఎంపీపీ తుంగల సుమతీదేవి, జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాసంకల్పయాత్ర ద్వారా తెలుసుకున్న సమస్యలను మేనిఫెస్టోలో పెట్టి వాటిని 95 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎంపీపీ తుంగల సుమతీదేవి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, వైఎస్ ఎంపీపీ దిడ్ల కిరణ్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా, ఉపసర్పంచ్లు గాజుల జయగోపాల్, మండలి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ సైకం బాబూరావుతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌ను విమర్శించడం తగదు

-జనసేన నియోజకవర్గ నాయకుడు సందు పవన్

విశాలాంధ్ర - గుడివాడ : ఎప్పుడు చూసిన ప్రతి ఒక్కరిని విమర్శిస్తున్న మాజీ మంత్రి కొడాలి నాని నోరెత్తితే క్యామెడీ కింగ్‌గాను, నీవు తమ నాయకుడు పవన్‌కాల్యాణ్‌ను విమర్శించడం చూస్తుంటే జబర్దస్తులో బిల్డప్ బాబాయిగా నోటికి ఎది వస్తే అది మాట్లాడే నిన్ను చూస్తుంటే అసహ్యం వేస్తుందని జనసేన నియోజకవర్గ నాయకుడు సందు పవన్ గటుగా విమర్శించారు. ఆదివారం స్థానిక భాస్కర్ థియేటర్‌రోడ్డులోని జనసేన అభిమాని కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, వేణుతురుమిల్లి సర్పంచ్ కె.శేషవేణి, కాంట్రాక్టర్ పాలంకి సారధిలతో కలసి సందు పవన్ మాట్లాడుతూ ఇప్పటం గ్రామంలో 600 కుటుంబాలకు 120 అడుగుల రోడ్లు వేస్తే మంచిదేగా అనే నీవు 4లక్షల 50వేలు జనభా ఉన్న గుడివాడలో నీ25సం॥ల పాలనలో ఎందుకు 120 అడుగుల రోడ్డు వేయలేదన్నారు. కె.ఎ పాల్, పవన్‌కాల్యాణ్ ఒక్కటే అంటున్న కొడాలి నాని, 5శాతం ఉన్న నీవు, 95 శాతం ఉన్న ప్రజలను ఏ విధంగా పాలిస్తునవో అర్థం కావడం లేదన్నారు. నీ ధనబలంతో ఎంత కాలం గుడివాడ ప్రజలను మోసం చేస్తావన్నారు. ప్రతి సారి డబ్బు పనిచేయదని గుర్తుపెట్టుకోవలన్నారు. గుడివాడ ప్రజలు నీకు డిపాజిట్లు కుడా లేకుండ చేస్తారన్నారు. గడపగడపకు పేరుతో బిల్డంపు బాబాయిగా ఒక్కక్క ఇంట్లో 2గం॥లు ఉంటే ప్రజల సమస్యలు నీకు ఎలా తెలుసుకుంటావన్నారు. నీ అనుకుల మీడియాలో రాష్ట్ర నాయకులను విమర్శిస్తు కామెడీలు చేస్తున్న నీవు, పేద ప్రజల పక్షాన నిలబడే పవన్‌కాల్యాణ్ విమర్శించడం మానుకోకపోతే నీకు తగ్గిన గుణపాఠం నేర్పించేందుకు జనసేన సైనికులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమాశంలో నాయకులు అర్.రామకృష్ణ, కోట్టు శివా, పేర్ని ప్రమిలారాణి, అర్జా కృష్ణ, బొల్ల కింగ్, షేక్ మీరషరీఫ్, వడ్డే గిరి, ఘంటా చెల్లమయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యానికి తూట్లు

విశాలాంధ్ర -పమిడిముక్కల: గత మూడు సంవత్సరాలలో వైసీపీ పాలన ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేసిందని పామర్రు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార రాజ అన్నారు.ఆదివారం అగినపర్రు లో రెండవ రోజు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలన లో అక్రమ దాడులు అరెస్టు లు పెచ్చరిల్లిపోతున్నాయని అన్నారు.గత సంవత్సరం రైతులు అమ్మిన ధాన్యానికి ఇంత అతి గతి లేదని మరల పంటలు వచ్చే రోజులు వస్తున్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో తేదెపా సీనియర్ నాయకులు యం.వి.సుబ్బయ్య ఎల్.రామారావు యం.నరేంద్ర అవి ఆర్.శ్రీనివాసరావు కె.బాబ్జి బి.ప్రకాష్ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

జోగి రమేష్ తక్షణమే రాజీనామా చేయాలి

విశాలాంధ్ర, మచిలీపట్నం టౌన్ : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై అవాకు లు చివాకులు పేలిన జోగి రమేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని మచిలీపట్నం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటం గ్రామంలో ఏకపక్షంగా ఇల్లు కూల్చివేత దుర్మార్గం చర్యని అన్నారు. జోగి రమేష్ పవన్ కళ్యాణ్‌పై వ్యాఖ్యలు చేయడం సరి కాదని అన్నారు.బూతుల మంత్రిగా జోగి రమేష్ అగ్రస్థానంలో ఉన్నారని బండి రామకృష్ణ దుయ్యపట్టారు. కృష్ణా జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లంకెశెట్టి బాలాజీ మాట్లాడుతూ సర్కస్ లో బఫ్న కి జోగి రమేష్ కి తేడా లేదని హేళన చేశారు. గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఎన్ని ఇల్లు నిర్మించి ప్రజలకు అందించేరో చెప్పాలని బాలాజీ ప్రశ్నించారు. ఏ మండలంలోనైనా జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయగలిగావా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సంయుక్త కార్యదర్శి జున్ను నాగరాజు చంటి, చక్రి, వడ్డీ చిరంజీవి ఎస్ శివ యశ్వంత్ తోట రాజేష్ ఎండి సమీర్, కర్రి మ్మహేష్,మైఖేల్ భాస్కరరావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ శాంతి, సంతోషాలతో ఉండాలి

- వైసీపీ జిల్లా నాయకులు మండలి

అన్నదానం చేస్తున్న దృశ్యం

విశాలాంధ్ర -గుడివాడ : ప్రతి ఒక్కరిపై అమ్మవారి కృపను చూపి శాంతి సంతో షాలతో ఉండాలని వైసీపి జిల్లా నాయకులు మండలి హనుమంతరావు అన్నారు. ఆదివారం స్థానిక నీలామహల్‌రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థానం దేవి శర్నవరాత్రాలు ఘనంగా ముగిసిన సందర్భంగా శాంతి నిమిత్తం దేవలయం కమిటీ అధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమాన్ని వైసీపి జిల్లా నాయకలు మండలి హనుమంతరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎం.వి నారాయణరెడ్డి, ఇఓ కానూరి సురేష్‌బాబు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన వ్యక్తికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఘంటసాల : ఇటీవల ప్రమాదవ శాత్తు కాలు విరిగిన వ్యక్తికి శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు తన వంతు సాయం అందించి తన వ్యక్తిత్వం చాటుకున్నారు. మండల కేంద్రమైన గోటకం ఏ కాలనీకి చెందిన అక్కల మురళీకృష్ణ ప్రమాదవ శాత్తు కాలు విరగటంతో ఆర్థికంగా కుటుంబ పోషణ వైద్య ఖర్చుల కు ఎంతో ఇబ్బందిగా మారింది. దీనికి తోడు మురళీ కృష్ణ భార్య పుష్ప వతి వెన్నుముక సమస్యతో బాధపడుతుంది. ఘంటసాలకు చెందిన పాస్టర్ చిన్నం దానియేలు మురళీ కృష్ణ ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యను శ్యామ్ కిషోర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన శ్యామ్ కిషోర్ నాయుడు ఆదివారం రూ. 5 వేల నగదును మురళీకృష్ణకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ఎన్నారైలు ప్రభుత్వం, గ్రామ ప్రముఖులు మురళీకృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మిలిటరీ ఉద్యోగి సోమ సుందరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్రకు నేటితో ఐదేళ్లు పూర్తి



విశాలాంధ్ర - జగ్గయ్యపేట: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్రకు 6 వ తేదీ ఆదివారం తో ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణం లోని బస్టాండు సమీపంలో ఉన్న దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో జరుగుతున్న విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన యాత్రనే ప్రజాసంకల్పయాత్ర అని, జనం కష్టాలను స్వయంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేడు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా గ్రామవార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారని అన్నారు.ఇచ్చిన హామీల్లో 98 శాతం అమలు చేశారని,3468 కిలో మీటర్లు తన పాదయాత్రను కొనసాగించారని, పాదయాత్రలో ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను స్వయంగా విని ఆ సమస్యను పరిష్కరి స్తానని హామీ ఇస్తూ మేనిఫెస్టోలో పెట్టి వారి సమస్యలకు పరిష్కారం చూపిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని తెలిపారు. అదేవిధంగా జగ్గయ్యపేట నియోజకవర్గం లో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కూడా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల వింటూ వారి సమస్యలకు పరిష్కారం చూపుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్,పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, అనుబంధ విభాగాల అధ్యక్షులు షేక్ మొహిద్దీన్,మునిని రాజ్యలక్ష్మి,బద్దు నాయక్,చారుగుండ్ల కొండా,గోగుల వెంకయ్య,ఉప్పెలి అఖిల్,కౌన్సిలర్లు కొలగాని రాము, వట్టెం మనోహర్,గింజుపల్లి వెంకట్రామయ్య,కో-అప్షన్ ఖాదర్ బాబు,దువ్వల రామకృష్ణ నాయకులు ఎక్సైడ్ భాష,ఎన్ఎస్పి సైదా,బాలకోటి, శ్రీనివాస బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

గురువిందగుంటలో శివ కల్యాణం

విశాలాంధ్ర- పెదపారుపూడి : మండలం లోని గురువింద గుంట గ్రామంలో "శ్రీ గంగా రాజరాజేశ్వరి బాల త్రిపుర సుందరి సహిత గోకర్ణేశ్వర స్వామి" కళ్యాణం కార్తీక మాసం సందర్భంగా ఆదివారం ఆలయ కమిటీ మరియు గ్రామస్తులు నిర్వహించారు. కళ్యాణ పీటలపై పిల్లలమర్రి అనిరుద్ధ కౌశిక్, భావన దంపతులు కూర్చుని కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం స్వామివారాలను మేళతాళాలతో, విశేష పూజలతో ఉత్సవ మూర్తులు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పిల్లలమర్రి వాసుదేవ మూర్తి, సభ్యులు పిల్లలమర్రి జనార్ధన్, కాపూరి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఏ కొండూరు మండలం లోని రామచంద్ర పురం గ్రామంలో సోమవారం తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిలి గడ్డ రక్షణ నిధి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోపర్యటిస్తారని ఏ కొండూరు వైఎస్ఆర్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు జడ్పీటీసి భూక్య గనియ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

గొల్లపూడిలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర- గంపలగూడెం : ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్య మని నియోజకవర్గ శాసన సభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ అనేది అన్నారు. ఆదివారము నాడు ఎమ్మెల్యే మండలంలోని గొల్లపూడి గ్రామ సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా సంకల్ప యాత్ర పూర్తి అయ్యి ఐదు సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో గ్రామంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే రక్షణ నిధి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శీలం నాగ నర్సిరెడ్డి ఎంపీపీ జి లక్ష్మి, జడ్పీటిసి సభ్యులు కోట శ్యాముల్, గ్రామ సర్పంచ్ పి లక్ష్మి, మాజీ సర్పంచ్ పి సత్యనారాయణ, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు చెరకు నర్సారెడ్డి, జి చెన్నకేశవరెడ్డి, నాయకులు పి ముత్తయ్య, పి శశాంక్, తిరువూరు జడ్పీటిసి సభ్యులు ఎర్రమల రామచంద్ర రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అటకెక్కిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం

తిరువూరు మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఉమర్ వలి

విశాలాంధ్ర-తిరువూరు: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును నిధుల మళ్ళింపుతో ఆయన తనయుడు ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అటకెక్కించారని ఆ సంఘ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఉమర్ వలి అన్నారు. స్థానిక సుంకర వీరభద్రరావు భవన్లో ఆదివారం భవన నిర్మాణ కార్మికుల సంఘం విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాయడమే కాకుండా రూ. 2వేల కోట్ల నిధులను ఇతర పథకాలకు దారిమళ్ళించి సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ఇసుక, సిమెంట్, ఇనుము, భవన నిర్మాణ సామగ్రి ధరలను విపరీతంగా పెంచి నిర్మాణ రంగాన్ని సైతం దెబ్బతీసిందన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి, సంఘ గౌరవాధ్యక్షుడు కొత్తపల్లి సుందరరావు మాట్లాడుతూ ఏఐటీయూసీ నీడలో బిల్డింగ్ వర్కర్స్ అందరూ సమిష్టిగా పోరాడి సంక్షేమ బోర్డును కాపాడుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ లు, వృద్ధాప్య, వికలాంగ, వితంతువులకు పెన్షన్లు, కార్మికులకు గుర్తింపు కార్డులు, ఇతర రాయితీలను అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ తిరువూరు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘ మండల ప్రధాన కార్యదర్శిగా షేక్ నాగుల్ మీరా, అధ్యక్షుడిగా మీనుగా వెంకటకృష్ణ, ఏడుగురు ఆఫీసు బేరర్లు, 8మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. మాదాసు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు రాయల యేసు, బీ సుబ్బారావు, రాయల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని కలిసిన తిరువూరు నాయకులు

ఆందోల్‌లో రాహుల్‌ని కలిసిన తిరువూరు నాయకులు

విశాలాంధ్ర-తిరువూరు: భారత్ జోడో యాత్రలో భాగంగా తెలంగాణలోని మెదక్ జిల్లా ఆందోల్‌కు వచ్చిన కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీని తిరువూరు నాయకులు కలిసి సంఘీభావం తెలిపారు. తిరువూరు పంచాయతీ మాజీ సర్పంచ్ ఉయ్యూరు అనసూయ, పార్టీ నాయకులు జీవన్ బాబు తదితరులు రాహుల్ పాద యాత్రలో పాల్గొని నియోజకవర్గంలో పార్టీ వ్యవహారాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ తరపున అభ్యర్థి విజయానికి తమవంతు కృషి చేస్తామని రాహుల్ గాంధీకి తెలిపామని అనసూయ పేర్కొన్నారు.

భక్తి పరవశులను చేసిన చిత్ర గీతాలాపన

విశాలాంధ్ర- విజయవాడ కల్చరల్ : ఇంద్రకీలాద్రి కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం హాలులో జరిగిన శ్రోతలను భక్తి పరవశులను చేసింది. కొండేటి శ్రీదుర్గనాగమణి, విజయశ్రీ,రేష్మ,ధనలక్ష్మి,షేక్ షబీనా, శ్యాం ప్రసాద్,డేవిడ్ రాజు, కె.వి.ప్రసాద రావు,సుదర్శనరాజు,కృష్ణ, కనకారావు, రత్నం,శ్రీనివాసరావు తదితరులు శివ శివ శంకర,శంకరా నాదశరీరాపరా, దినకర శుభకర వంటి ఇత్యాది పాటలను పసరమ్యంగా పాడి వినిపిస్తూ శ్రోతల హృదయాలలో భక్తిని నింపారు. తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

మంత్ర ముగ్ధుల్ని చేసిన సినీ గీతాలాపన

విశాలాంధ్ర- విజయవాడ కల్చరల్ : ఎన్ ఆర్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కౌతా పూర్ణానందం సత్రం హాలులో జరిగిన సినీ గీతాలాపన శ్రోతలను మంత్ర ముగ్ధులను చేసింది. డి వీర్రాజు,సిహెచ్ రాజేష్ ల నిర్వహణలో జిలానిఖాన్ పర్యవేక్షించారు. గాయనీ గాయకులుగా లక్ష్మీతులసి,మాధవి,షబన,శివశర్మ, డేవిడ్ రాజు,సయ్యద్ అలీ తదితరులు పలు చిత్రాలలోని పాటలను శృతిలయల మేళవింపుతో రసభరితంగా పాడి వినిపించారు. వ్యాఖ్యాతగా డేవిడ్ రాజు వ్యవహరించారు.

దాత విగ్రహావిష్కరణకు హాజరైన ప్రముఖులు

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, ప్రముఖ దాత కుక్కడపు మోహనరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆదివారం ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పెనుగొండ సుబ్బారాయుడు ఆవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు దాతగా వ్యవహరించటమే కాక, ఆర్యవైశ్య సంఘం, కల్యాణమండపం ఏర్పాటు తదితర కార్యక్రమాల్లో మోహనరావు ముఖ్యభూమిక పోషించారని ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు ఎన్‌టీ.వెంకటేశ్వరరావు, నెక్కళపు వెంకటేశ్వరరావు, నెక్కళపు శ్రీనివాసరావు, గోళ్ల గురునాధరావు, అనుమోలు శివబాజి, వంకదారు ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాల్లో చేర్చాలి

రజక చైతన్య పోరాట సమితి కన్వీనర్ అన్నవరపు నాగమల్లేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని రజక చైతన్య పోరాట సమితి కన్వీనర్ అన్నవరపు నాగమల్లేశ్వరరావు కోరారు. రజకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో అదివారం ధర్నాచౌక్‌లో రజకుల ఆత్మగౌరవ దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, రజక మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు నివారించాలి,గ్రామ బహిష్కరణలు జరగకుండా చూడాలి,రజకులను వెంటనే ఎస్సీ జాబితాలో చేర్చాలి,రజకులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షకు చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని 18 రాష్ట్రాల్లో 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తరువాత కులవృత్తులు అంతరించిపోతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో రజకులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు దీక్షలో పాల్గొని మద్దతు ప్రకటించారు. అనంతరం కోటేశ్వరరావు రజక వృత్తిదారులు గ్రామాల్లో వివక్షతను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా చోట్ల దోభీఖానాలు ధ్వంసం కావటంతో పనులు చేయలేని స్థితి ఉందన్నారు. వర్షాలు, వరదలు వచ్చినప్పుడు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దోభీఖానాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. సంఘీభావం తెలిపిన వైసీపీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ కుల వృత్తులు ప్రకారం వర్గీకరణ జరిగింది, ఎస్సీలుగా చేర్చడం అంత తేలికైన విషయం కాదన్నారు.దీనిపై కూలం కుషంగా చర్చ జరగాలన్నారు.అయితే మీ కోర్కెను సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ రజకు లకు, నాయి బ్రాహ్మణులకు, టైలర్లకు జగనన్న తోడు పథకం ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. రజకులను ఎస్సీలలో చేర్చటానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళతానని హామీ ఇచ్చారు. రజకులను ఎస్సీలు చేర్చాలంటే కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిది అన్నారు.వైసీపీ దేవినేని అవినాష్ వచ్చి మాట్లాడుతూ రజకుల న్యాయ మైన డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. రజకులకు కేటాయిం చిన చెరువులను స్థానిక నాయకులు కబ్జాలు చేస్తున్నారన్నారు. ఈ ధర్నాలో గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు నాగరాజు, ఉకొటి శేషగిరిరావు, జేటి.రాజేంద్రప్రసాద్, కందకట్ల శ్రీనివాసరావు, కుందేటి వెంకటేశ్వరరావు, పోలుకొండ శ్రీనివాసరావు .దేవి లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

యువతి పై మేనేజర్ అసభ్యప్రవర్తన

విశాలాంధ్ర-విజయవాడ క్రైమ్: యువతి పై అసభ్యంగా ప్రవర్తించిన ఘటన ఆదివారం విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రామవరప్పాడుకు చెందిన యువతి నగరంలోని బ్యూటీ పార్లర్‌లో టెలీకాలర్‌గా పనిచేస్తుంది. బ్యూటీ పార్లర్ మేనేజర్ బాలగంగాధర్ తిలక్ ఒంటరిగా ఉన్న ఆయువతిని అందంగా ఉన్నవంటూ యువతి పై అసభ్యకరంగా ప్రవర్తించాడు. కేకలు వేయడంతో అక్కడి నుండి పరారైయ్యాడు. యువతి జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పి పటమట పోలీసులను ఆశ్రయించింది.

మార్దంగిక మహారాణికి సువర్ణఘంటా కంకణ ధారణ

విశాలాంధ్ర- విజయవాడ కల్చరల్ : ఘంటసాల వెంకటేశ్వరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో భరతనాట్య అధ్యాపకురాలుగా బాధ్యతలు నిర్వహించి గుంటూరు ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలకు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహిస్తూ పదవి విరమణ చేసిన పద్మశ్రీ దండమూడి సుమతి రామమోహనరావు భారతదేశంలో మొట్టమొదటి టాప్ గ్రేడ్ మహిళా మృదంగ విద్వాంసురాలిగా అఖండ కీర్తినార్జించారు. లెక్కకు మించి అవార్డులు,పురస్కారాలు,బిరుదులు ఈమె సరసన చేరాయి. కళా రంగంలోకి ప్రవేశించి ఆరు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం సాయంత్రం ఆమెకు సువర్ణఘంటాకంకణ ధారణ చేసి ఘన సత్కారం చేశారు. విజయవాడ ఘంటసాల సంగీత నృత్య కళాశాలలోని కళావేదికపై స్వరతరంగిణి, సామగానలహరి,శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి,గాయక సార్వభౌమ సంగీత పరిషత్,శ్రీ సద్గురు సంగీత సభ లు,శిష్య బృందం సంయుక్తంగా సమర్పించిన సువర్ణఘంటా కంకణ ధారణ సభకు అధ్యక్షునిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్,ముఖ్యఅతిథిగా ప్రసార కళా ప్రవీణ ఓలేటి పార్వతీశం, సన్మాన కర్తగా సుప్రసిద్ధ మృదంగ విద్వాంసులు,గాత్ర సంగీత విద్వాంసులు పద్మభూషణ్,సంగీత కళానిధి,డాక్టర్ టివి గోపాలకృష్ణన్ లు వ్యవహరించారు. సంగీత ప్రియుల,కళా పోషకుల, కళాకారుల,ఆహుతుల హర్షధ్వానాల మధ్య ఆమెకు నిరూపమాన రీతిలో ఘనంగా సత్కారం జరిగింది. అతిథులుగా విద్వాన్ టిఎస్ రామచంద్రరావు,ఎటువంటి వర్గబేదాలకు తావివ్వని,నగరంలో సంగీత పరిరక్షణకు, కళాకారులను ఆదుకుంటూ వేదికలు కల్పించేందుకు నడుంబిగించిన,ఆయన లేని సభ లేని సుప్రసిద్ధ గాత్ర సంగీత విద్వాంసుడు మోదుమూడి సుధాకర్ లు పాల్గొన్నారు.

పల్లవించిన మృదంగ నాదతరంగాలు..

అదే వేదికపై డాక్టర్ టివి గోపాలకృష్ణన్ మృదంగ లయ విన్యాసం నాద తరంగ ధ్వనులతో అమోఘంగా సాగింది.

కొండపల్లి ఘాట్ రోడ్‌లో అదుపు తప్పిన కారు -ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ జామ్

విశాలాంధ్ర- విజయవాడ: కొండపల్లి ఖిల్లాకు వెళ్లే ఘాటు రోడ్డులో కారు అదుపు తప్పి ప్రక్కకు ఒరిగి రోడ్డుకు అడ్డంగా ఆగిపోయింది. కార్తీక మాసం కావడంతో ఆదివారం కొండపల్లి ఖిల్లా కు పర్యాటకులు భారీగా వచ్చారు. తిరుగు ప్రయాణంలో మలుపు వద్ద కారు ప్రమాదానికి గురైయింది. కారులో ఉన్న వారికి స్వల్ప గాయాలు అయినట్టు సమాచారం. ప్రమాదంతో ఘాట్ రోడ్డులో భారీ ట్రాఫిక్ జాం ఏర్పడింది. పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

విధి నిర్వహణలో నిజాయితీ ఉండాలి

విశాలాంధ్ర- విజయవాడ : ఉద్యోగులు వారి విధులను నిర్వర్తించటంలో నిజాయితీ, జవాబుదారీతనం ఉండాలని ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ జోషి అన్నారు. ఎఫ్‌సీఐ అమరావతి ప్రాంతీయ కార్యాలయంలో అక్టోబరు 31 నుంచి నవంబరు 6వ తేది వరకు విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌ను పాటించారు. ఆదివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి జీవితంలో చిత్తశుద్ధి, నిష్పాక్షికత వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఉద్యోగి పనితీరును మెరుగుపర్చుకోవటానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. విజిలెన్ వీక్ సందర్భంగా విజయవాడలోని డీఎస్ఎంసీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, పోస్టర్ మేకింగ్, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

జగన్ జీవితమంతా నేరాలు చేయడం... నేరాలు చేసిన వారిని కాపాడడమే : ఆచంట సునీత

విశాలాంధ్ర - జగ్గయ్యపేట: ముఖ్య మంత్రి జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా, అతని అభిమాని శ్రీనివాస్ కోడికత్తితో దాడి చేస్తే జగన్ రెడ్డికి 0.5సెంటీమీటర్ల గాయమైతే చంద్రబాబు నిందితుడిపై 307 హత్యాయత్నం కేసు పెట్టి చర్యలు తీసుకున్నారని ఇటీవల చంద్రబాబుపై వైసీపీ గూండాలు రాళ్లదాడి చేస్తే, ఈ దాడిలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ గాయపడి, రక్తం కారితే దోషులపై 324 సెక్షన్ కింద అతిచిన్న కేసు పెట్టి వక్రబుద్ధిని చూపారని అంగన్వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత విమర్శించారు. ఆదివారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ జగన్ రెడ్డి తన జీవితమంతా నేరాలు చేయడం, నేరాలు చేసిన వారిని కాపాడడమే అన్నట్లు వ్యవహరిస్తున్నాడని ఎద్దేవా చేసారు. సొంత బాబాయ్ వివేకానందరెడ్డిని అత్యంత కిరాతకంగా గొడ్డళ్లతో నరికి చంపి పొట్టనబెట్టుకున్న దుర్మార్గులకు కూడా కొమ్ముకాసి కాపాడుతున్న వ్యక్తి గా చరిత్రలో నిలిచిపోయాడు అని అన్నారు.ఏపీ పోలీసుల పరువు సుప్రీంకోర్టు సాక్షిగా మంటగలిసిందని,నిష్పాక్షికంగా కేసు విచారణ చేసే సీబీఐ అధికారులపైనే కేసులు పెట్టిన ఘనత ఎ పి పోలీసులకే దక్కిందని ఘాటుగా విమర్శించారు.

స్త్రీ విముక్తి దిశగా యుద్ధ భేరీ మోగించిన 'యుద్ధ నారి' కవితా సంకలనం

విశాలాంధ్ర- కంచికచర్ల : నేడు సమాజంలో అన్ని రంగాల్లో మహిళలపై , చిన్నారులపై జరుగుతున్న హింస, లైంగిక దాడులు , సామూహిక అత్యాచారలను నిరసిస్తూ దాదాపు యాభై మంది మహిళా కవయిత్రులతో, 50 బలమైన కవిత్వంతో తమ మనసులోని అగ్ని పర్వతాలను ఆయుధాలుగా మలిచి రాసిన కవితా సంకలనం పేరు 'యుద్ధ నారి'! ఈ కవితా సంకలనానికి సంపాదకీయం కవి , మనో విశ్లేషకుడు , నీలం.సర్వేశ్వర రావు సంపాద కీయం వహించారు. ఈ కవితా సంకలనం ముఖ్యోద్దేశం ఏమంటే ఈ అస్థిత్వ సమాజంలో స్త్రీ సమస్యలకు స్త్రీలే పరిష్కరించుకోవాలి అని , స్త్రీ విముక్తి దిశగానే మహిళల ఆచరణ సాగాలని , స్వార్థం , భయం కొంత మానుకొని ముందడుగు వేయాలని చెప్పడం జరిగింది. ఈ 'యుద్ధ నారి' కవితా సంకలనం త్వరలో కంచికచర్లలో ఆవిష్కరించడం జరుగుతుంది.

నగరంలో ఐక్యూ చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : విజయవాడ నగరంలో ఐక్యూ చిత్ర యూనిట్ సందడి చేసింది. నూతన నటీనటులతో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు విజయవంతం చేసి చిన్న సినిమాలను ప్రోత్సహించాలని నిర్మాత కాయగూరల లక్ష్మీపతి కోరారు. ఐక్యూ చిత్రం ప్రమోషన్ లో భాగంగా బందర్ రోడ్,లబ్బీపేట లోని ఒక హెూటల్ లో చిత్ర యూనిట్ విలేక రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న చిత్ర నిర్మాత కాయగూరల లక్ష్మీపతి మాట్లాడుతూ సాయిచరణ్ హీరోగా, హీరోయిన్లు పల్లవి,ట్రాన్సి జంటగా శ్రీనివాస్ జీఎల్‌బి దర్శకత్వంలో ఐక్యూ చిత్రాన్ని నిర్మించినట్లు తెలియజేశారు. వైవిధ్యమైన కథాంశంతో రూపొందుతోన్న చిత్రమిదని చెప్పారు. ఈ చిత్రంలో టీడీపీ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఒక ప్రత్యేక పాత్రలో నటిస్తున్నారని ఆయన నటన ఈ చిత్రానికి హైలెట్గా ఉంటుందని తెలి యజేశారు . ఇప్పటివరకూ రాజకీయాల్లో సీని యర్ నేతగా,మాజీ మంత్రిగా చూసిన రఘునాథ్ రెడ్డి ని ఈ చిత్రంలో ఒక నటుడి గా చూస్తారని చెప్పారు. ఈ చిత్రంలో మా అన్న కొడుకు సాయిచరణ్ హీరోగా నటిస్తున్నాడని తెలిపారు. కాలేజీ బ్యాక్ డ్రాప్ తో పాటు ప్రేమ కథ సన్నివేశాలు, హీరోకు కుటుంబ సభ్యులకు మధ్య జరిగే సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుం టాయని తెలియ జేశారు. నగరంలోని ఆర్ కె ఇంజనీరింగ్ కాలేజ్ తో పాటు తిరుపతి, నెల్లూరు, గుంటూరు,ప్రాంతాల్లో చిత్ర ప్రమోషన్ నిర్వహించామని అందరి నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ నెల 7 వ తేదీన విశాఖపట్నంలో,8 వ తేదీన రాజమండ్రి లో 9 వ తేదీన కాకినాడ,10 వ తేదీన ఏలూరు లో ప్రమోషన్ నిర్వహిస్తామని వివరించారు. తదనంతరం హీరోసాయిచరణ్ మాట్లడుతూ"మా తొలి చిత్రం 'ఐక్యూ'ని ఆదరించి, మరిన్ని సినిమాలు చేయడానికి మాకు ఎనర్జీ ఇవ్వాలని ప్రేక్షకులను కోరుకుంటున్నానని చెప్పారు.'ఈ చిత్రానికి కథ, మాటలు, సంగీతం, పోలూర్ ఘటికాచలం కాగా, సురేందర్‌రెడ్డి తన కెమెరాతో సన్నివేశాలను అద్భుతంగా తీశారని చెప్పారు. సీనియర్ నటుడు సుమన్‌తో పాటు సత్య ప్రకాష్,గీతా సింగ్,బెనర్జీ కూడా నటిస్తున్నారని తెలిపారు. విలేకరుల సమావేశంలో హీరోయిన్ ట్రాన్సి,పద్మిని,మాళవిక చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

In the Court of the III Addl Senior Civil Judge at Vijayawada

E.P.No.225/2019 in O.S.No.86/2015
Between :
Kambham Rani & 3 Others - Petitioners/ DHRs
and
K. Venkateswara Rao Died & others - Respondents/JDRs
To
Kambham Venkateswaramma, W/o. Venkateswara Rao, Garikaparru, Thotlavalluru Mandal. **- 2nd JDr**
Asileti Radhika, W/o. Lava Kumar, R/o. Kapileswarapuram, Pamidimukkala Mandal **- 6th JDr**

Please take notice that the matter is posted to 18-11-2022 for your appearance the DHRs has filed the EP for delivary of the schedule property. If you not attened the Hon'ble Court **at 10.30 AM on 18-11-22** otherwise, the matter will be decided exparte.

N. Srinivasa Rao, Advocate
38-1-22, Governorpet,
Vijayawada, Vijayawada- 520002
Dt : 2-11-22 cell : 9490291765

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కొనకళ్ల విద్యాధరరావు దంపతులు

విశాలాంధ్ర, విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సభ్య కుటుంబాలకు ఎంఆర్ఎస్ఐ,ఎక్స్, పీఆర్పీ, ల్యాబ్ పరీక్షలు అన్నింటిలో 50శాతానికి పైగా రాయితీ ఇవ్వడం డాక్టర్ ఎం.జె. నాయుడు ఉదార స్వభావానికి నిదర్శనమని చాంబర్ ఛైర్మన్ కొనకళ్ల విద్యాధరరావు ప్రశంసించారు.ఆదివారం గాంధీనగర్‌లోని చాంబర్ హాలులో ఎముకలు,కీళ్లు, నరాలు, కండరాల సమస్యలపై ఎం.జె. నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్చే జరిగిన ఉచిత అధునాతన మెగా వైద్య సేవా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. హాస్పిటల్ గౌరవ చైర్మన్ వావిలాల రజనీకాంత శర్మ పర్యవేక్షణలో జరిగిన ఈ వైద్యశిబిరంలో డాక్టర్ ఎం.రవితేజ, డాక్టర్ గౌతమ్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ దుర్గా పవన్ కల్యాణ్ పాల్గొని విశేష సేవలు అందించారు. బీపీ, షుగర్ తో పాటు కీలకమైన ఎముకల అరుగుదల పరీక్షలు చేయించి ఆపై రోగులనూ క్షుణ్ణంగా పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ గౌరవ చైర్మన్ వావిలాల రజనీకాంత శర్మ, డాక్టర్ రవితేజ లను చాంబర్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఉపాధ్యక్షులు పి. రామకుమార్, సంయుక్త కార్యదర్శి పోకూరి గంగా వెంకట రమేష్, మేనేజర్ వి.కామేశ్వరరావు తదితరులు పాల్గొని సేవలందించారు. ఈ కార్యక్రమాన్ని చాంబర్ సభ్యులు 238 మంది వినియోగించుకుని ప్రయోజనం పొందారు.

9 నుంచి అండర్-19 స్కూల్ గేమ్స్ జట్ల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 9వ తేది నుంచి వివిధ క్రీడాంశాలలో అండర్-19 స్కూల్‌గేమ్స్ జిల్లా జట్లను ఎంపిక చేయనున్నట్లు అండర్-19 స్కూల్ గేమ్స్ కార్యనిర్వాహక కార్యదర్శి వి.రవికాంత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తదీన ఉయ్యూరులోని ఎజీ అండ్ ఎస్‌జీ ఎస్ కళాశాలలో అథ్లెటిక్స్ బాలబాల్లి జట్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. 10వ తదీన పిబి.సిద్దార్థా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఖోఖో (బాలురు), కబడ్డీ (బాలురు), త్రోబాల్ (బాలురు), బ్యాడ్మింటన్ (బాలుర) జట్లను ఎంపిక చేయనున్నామని చెప్పారు. 11వ తదీన వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికయిట్ విభాగాలలో బాలుర జట్లను పిబి. సిద్దార్థా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎంపికచేస్తామని వివరించారు. 01-01-2004 తర్వాత పుట్టిన వారు మాత్రమే పోటీలలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 10వ తరగతి ఒరిజినల్ మార్క్‌లిస్ట్, స్టడీసర్టిఫికెట్, ఆధార్‌కార్డులతో సెలక్షన్స్‌కి హాజరవ్వాలన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు గూగుల్ ఫామ్స్ పూర్తిచేసి సెలక్షన్స్‌కి హాజరుకావలని తెలిపారు.

పచ్చని చెట్లు, ప్రగతికి మెట్లు

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో ఆదివారం గూడూరు - కప్పలదొడ్డి ప్రధాన రహదారి ప్రక్కన హరితహారం లో భాగంగా మొక్కలు నాటి, వాటికి ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా యక్కల. నాగరాజు మాట్లాడుతూ, మనిషి ఆరోగ్యంగా మంచి ఆక్సిజన్ స్వీకరించాలంటే ఎన్ని కోట్లు ఖర్చు పెట్టిన స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకోలేమన్నారు. కాని ఒక చెట్టు ద్వారా ఎంతో స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకోవచ్చని మరియు పచ్చని చెట్లు వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని, వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి అన్నారు . ఈ కార్యక్రమంలో పేరిశెట్టి. విజయ్ కుమార్, ఊటుకూరి .రామకోటి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఎన్నిక

విస్సన్నపేటలో సమావేశమైన విశ్వబ్రాహ్మణ సంఘ నేతలు

విశాలాంధ్ర- విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండల విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గాన్ని ఆదివారం సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. సంఘం నూతన కమిటీ అధ్యక్షునిగా రంగోజు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి మోహన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా ఆదిమూలం శ్రీనివాసాచారి, కోశాధికారిగా కన్నూరి శ్రీనివాస్‌లను సభ్యులు ఎన్నుకున్నారు. పలువురు సంఘ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ నివాసి అయిన **పాటిబండ్ల సీతారామశాస్త్రి తండ్రి (లేటు)దుర్గా నాగ ప్రసాద్** నుండి నంజాయిషీ పొంది యావన్మందికి ఈ క్రింది విధంగా తెలియజేయడమైనది. ఈ దిగువ షెడ్యూల్ స్థిరాస్థి నా క్లయింటు తండ్రిగారికి దాక్యుమెంటు **నెంబరు 2055/1966**గా గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడి తనకు సంక్రమించిన ఆస్తిలో ఎ-షెడ్యూల్‌లో ఉన్న భూమి **య. 5.03 సెంట్లు** నాకు వీలునామా ద్వారా సంక్రమించి అప్పటి నుండి సదరు ఆస్తి నా స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచున్నాను. **ది:02.11.2022**వ తేదీన ఇబ్రహీంపట్నం వెళ్ళు మార్గంలో **నెం. 2055/1966** ఒరిజనల్ దస్తావేజులు దానితోపాటు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ కలిగి ఉన్న నా బ్యాగ్ పోయినది. అదే మార్గంలో వెతికి చూడగా పోయిన నా బ్యాగ్ దానిలో ఉన్న దస్తావేజులు కనబడలేదు. ఈ విషయాన్ని ఇబ్రహీంపట్నం పోలీసు వారికి తెలియజేయడమైనది. ఎవరికైనా దొరికిన యెడల మమ్ములను సంప్రదించగలరు.

షెడ్యూలు :కృష్ణాజిల్లా, విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, రాజ రాజేశ్వరిపేట, ఆర్.యస్. **నెం. 52/1లో య. 5.03 సెంట్లు** విస్తీర్ణ స్థిరాస్థి భూమికి హద్దులు: **తూర్పు :** ఉప్పలరాజు కనుమూరి నరసింహరాజు వగైరాల భూమి. **దక్షిణం:** బుడమేరు. **పడమర:** కోసూరి వీరభద్రరావుగారి భూమి. **ఉత్తరం :** దాట్ల కృష్ణంరాజు వగైరాల భూమి.

చిలుకూరి వీర రాజు, అద్వకేటు,
24-11/2-31, దోనేపూడివారి వీథి,
3వ లైను, బావాజీపేట, విజయవాడ-3.
మొబైల్ నెం: 9849139522,
9505819363

స్వామివారికి విరాళం

విశాలాంధ్ర-గంపలగూడెం : ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో ఆదివారం నాడు స్వామి వారి నిత్యాన్నదానం వితరణకు పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదూరు వాస్తవ్యులు కె కిష్టయ్య- వెంకాయమ్మ కుమారులు కె శ్రీనివాసరావు 25 వేల రూపాయలు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కావూరి శశిరేఖకు, కమిటీ సభ్యులు నూకల నాగ లక్ష్మణ్ రావుకు అందజేశారు. అనంతరం స్వామి వారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.

పూర్వ విద్యార్థులచే ఉపాధ్యాయులకు సత్కారం

ఉపాధ్యాయులను సత్కారిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర - గుడివాడ : అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య మున్సిపల్ హైస్కూలు 75వ డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ ముగింపు ఉత్సహ సభను పూర్వ విద్యార్థుల చిన నలందదాసు, దాసరి నిరంజన్, అమర్, ప్రకాష్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక కైకాల సత్యనారయణ పురపాలక కళామందిరంలో ఎజికె మున్సిపల్ హైస్కూలు పూర్వ విద్యార్థుల అధ్వర్యంలో ఉపాధ్యాయలను సత్కరించే సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు చోడవరపు విజయకుమార్ అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమానికి అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య మనవరాలు శశికళ, డా॥ వల్లురుపల్లి సుబ్రహ్మణేశ్వరరావు మాజీ ఉపాధ్యాయులు వెంకట్రావు, రమేష్, ఆకుల మల్లేశ్వరరావు, పిసపాట అనంతశాస్త్రి, కుమార్తె మంజులు పాల్గొన్నారు. ఈ సభలో పూర్వ విద్యార్థులు చిననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుని, గురువులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ప్రస్తుత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్రహ్మలింగయ్య శివాలయం ప్రధాన అర్చకుడు గాంధీ మృతి

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం శివప్రసాద్ (గాంధీ) గురు స్వామి ఆదివారం ఉదయం స్వర్గస్తులైనారు వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని చిక్కవరం గ్రామంలో రెవెన్యూ విషయంలో గ్రామాలలో కర్ణం అధికారిగా కొంతకాలం ఆయన పని చేశారు అంతేకాకుండా అమ్మవారి ఆదరణ గురుస్వామిగా కొద్ది సంవత్సరాలుగా మాలాధారణ స్వాములకు ఎంతో అండదండలుగా మనోధైర్యంతో ఆయురారోగ్యాలతో చేశారు. గ్రామ పరిధిలోని శ్రీ బ్రహ్మలింగయ్య శివాలయంలో వంశపారంగా ప్రధాన అర్చకులుగా పనిచేశారు గ్రామంలో పోస్ట్ మాస్టర్ గా కూడా ఈయన ప్రజల మన్ననలు అందుకున్నారు. రేపు ఉదయం 8 గంటలకు చిక్కవరం గ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.

తిరుపతమ్మకు ప్రత్యేక దీపాలంకరణ

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న తిరుపతమ్మ అమ్మ వా రి ఆలయం లో కార్తీక మాసం రెండవ ఆదివారం కావడంతో అమ్మ వారికీ ప్రత్యేక దీపాలంకరణ. ప్రత్యేక పూజలు. ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన. వెంకటరమణ. గోపి. ల ఆధ్వర్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చై ర్మన్. ఇంజం. కేశవ రావు. ఆంజినేయశర్మ. పూజారులు. వేద పండితులు. ఆలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

సాయంత్రం నది హారతులు

ఆదివారం సాయంత్రం ఆలయ ప్రధమ పూజారి.మర్రే బోయి న. వెంకటరమణ.ఆంజినేయశర్మ ల ఆధ్వర్యం లో మున్నేటిలో నది హారతులు కార్యక్రమాని మహిళా భక్తులు లో కలసి ఆలయ చై ర్మన్. కేశవ రావు.ఆలయ సిబ్బంది నిర్వహించడం జరిగింది.

అన్నదానానికి విరాళం అందజేత

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం లో జరుగు అన్నదానం కార్యక్రమంకు ఎన్ టీ ఆర్ జిల్లా జగ్గయ్యపేట కు చెందిన మండవ. సాంబ జగపతి రావు.10116/ రూపాయలు విరాళం గా ఆలయ చై ర్మన్ ఇంజం. కేశవ రావుకు ఆదివారం అందజేశారు. అనంతరం ఆలయ వేద పండితులు. పూజారులు వీరిని ఆశీర్వాదిం చి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్సెక్టర్ జంగం. ప్రసాద్. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞానాభివృద్ధి కోసం విద్యార్థులు కష్టపడాలి

విశాలాంధ్ర-గుంటూరు : గ్లోబలీక రణ నేపథ్యంలో విజ్ఞానం అనం తంగా పెరిగిందని, విద్యార్థులు తరగతి పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు పనికొచ్చే అన్ని రకాల మాధ్యమాలను ఉపయోగించుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఐడీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కేజీవీ సరిత అన్నారు. స్థానిక నగరంపాలెం ఎస్వీఎస్ఆర్ రెడ్డి బాలుర వసతి గృహంలో బండి సాహితీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నిర్మించిన భవనంలో కంప్యూటర్ ల్యాబ్‌ను ఆదివారం ఆమె ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ సరిత మాట్లాడుతూ తమ బిడ్డ పోయిన దుఃఖాన్ని దిగమింగుకొని చారిట బుల్ ట్రస్ట్ ద్వారా అశోక్ రెడ్డి సుధావాణి దంపతులు గుంటూరు నగరంతో పాటు గ్రామీణ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇతోధికంగా చేయూతను అందించటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో హాస్టల్ పాలకవర్గ అధ్యక్షులు చల్లా అంజిరెడ్డి, కె.సంజీవరెడ్డి, నగర కార్పొరేటర్లు శ్రీనివాసరెడ్డి, పడాల సుబ్బారెడ్డి, ఏపీ టెక్స్‌టైల్ ఫెడరేషన్ అధ్యక్షులు బూసిరెడ్డి మల్లేశ్వర రెడ్డి, ప్రొఫెసర్ షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర కార్యవర్గ కమిటీ సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ : గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన "గిరిజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర కార్యవర్గ కమిటీ సమావేశం" కార్యక్రమంలో రాష్ట్ర ప్రెసిడెంట్ దేవరకొండ సుబ్బారావు విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజనుల యొక్క సమస్యలు కార్యాచరణ చర్చించే రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయించుకున్నామని ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా కన్ను తన కమిటీని కూడా ఏర్పాటు చేసుకుని నియామక పత్రాలు అందజేశామని గిరిజనుల సమస్యలుపై చర్చించామని ముఖ్యంగా జిల్లా కమిటీల ఏర్పాటులో భాగంగా కృష్ణా జిల్లా కమిటీని ఏర్పాటు, ఎన్టీఆర్ జిల్లా కమిటీలో ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు జారీ చేయుట. సంఘ అభ్యున్నతికి ఏకధాటి నిలబడి పోరాటం చేసే విధంగా అనేక నిర్ణయాలు తీసుకున్నామని. తీర్మానము చేయుట,.సంఘం నందు జరిగిన 2020-2021వ సంవత్సరమునకు సంబందించిన జమా ఖర్చుల నివేదిక సమర్పించుమని, గిరిజనుల అభివృద్ధి కొరకు చేపట్టవలసిన ప్రణాళిక తయారు చేయుట మరియు వారి సమస్యల పరిష్కారము కొరకుచేపట్టవలసిన కార్యాచరణ. గిరిజనులు రాజకీయముగా ఎదుగుట లేదు రాజకీయముగా 1శాతం పదవులు మాత్రమే ఇస్తున్నారు అన్ని న్యాయము జరిగేటట్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెల్లుట గూర్చి చర్చ జరిగింది. జిల్లాలలో వున్న . అన్ని ప్రాంతములలో ఉన్న గిరిజనులకు ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేసి పూర్తి ఖర్చు ప్రభుత్వము చేయించాలి అనే విషయముపై చర్చించుట. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలలో ఉన్న అడవి భూములు గిరిజనులకు భుక్తపరచి 3 ఎకరముల భూమిని ఇవ్వమని ప్రభుత్వమునకు నివేదికను సమర్పించుటపై చర్చ జరిగింది మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి చేయడం కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నామని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సుబ్బారావు వివరించారు ఈ సమావేశంలో జనరల్ సెక్రెటరీ బోనోతు జగన్, రాష్ట్ర జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువతతో కలసి అందరికి సువార్తను ప్రకటిద్దాం

ఫాదర్ గుజ్జుల మైఖేల్

వేద వ్యాకాని బోధిస్తున్న ఫాదర్ గుజ్జుల మైఖేల్

విశాలాంధ్ర - గుడివాడ : చెవులతో విని, కన్నులతో చూసిన దానిని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని, యువతతో కలసి అందరికి సువార్తను ప్రకటించి, శాంతి, సమాధానాలతో మెలగాలని, ప్రభువు చూపించిన మార్గంలో పయనించాలని రెవ.ఫాదర్ గుజ్జుల మైఖేల్ అన్నారు. ఆదివారం స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల్ (ఆర్.సి.ఎం.) దేవాలయములో వేదవ్యాపక ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి భక్తులకు దైవసందేశాన్ని అందిస్తు వేద వ్యాప్తి కోసం పునీత తామస్ మహనీయుడు భారతదేశంలో మలబార్ ప్రాంతంలో ఎక్కువగా కృషి చేశారన్నారు. ఆ దేవదేవుడు ప్రాణం కంటే విశ్వాసము ఎంతో గొప్పదన్నారు. వేదవ్యాపకం అనగా మనకు తెలిసిన సువార్తను పదిమందికి తెలియజేయడమేనన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వేదవ్యాపక ఆదివారాన్ని ఎంతో ఘనంగా నిర్వహించి వచ్చిన దేవుడి కానుకలను దైవపిలుపు కోసం, దేవాలయాల నిర్మాణం కోసం పోప్ వాటిని వినియోగించటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఆ దేవుడు చూపిన మార్గం తోటి వారికి సహాయం చేయటంలోనే ఎంతో తృప్తి ఉంటుందని ఇదే దేవుడు కోరుకునేదన్నారు. అనంతరం దివ్యబలిపూజా కార్యక్రమాన్ని సమర్పించారు. వేదవ్యాపక ఆదివారం వివిధ సంఘాల నుండి అనేక తినుబండారాలు, ఆటవస్తువులను ప్రదర్శించి పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమములో సహాయగురువు ఫాదర్ రవికాంత్, కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి, సభ్యులు, కారే శ్రీనివాసరావు, ఇంటి స్వామిదాసు, రెబ్బా బాలరాజు, వీరాబత్తిన జీవరత్నరాజు ఉపదేశికులు టి.క్రీస్తురాజు, ఆంతోని, పుష్పకిరణ్, భాస్కర్, సిస్టర్స్, మరియదళ సభ్యులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇప్పటం కూల్చివేతలపై చర్చకు సిద్ధమా..?

మంత్రులకు గాదె సవాల్

విశాలాంధ్ర-గుంటూరు : కూల్చివేతలతో మొదలైన జగన్ రెడ్డి ప్రభుత్వ దాష్టికాలు పరాకాష్టకు చేరా యని.. ఎన్నికలు ఎప్పుడు జరిగిన ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. ఇప్పటం గ్రామంలో ఇల్లు కూల్చివేతలపై మంత్రులు మాట్లాడడం హాస్యాస్ప దంగా ఉందని... దమ్ముంటే కూల్చివేతలపై చర్చకు రావాలని మంత్రులు జోగి రమేష్, అంబటి రాంబాబు, రోజాకు సవాల్ విసిరారు. పోలీసులను అడ్డుపెట్టి పవన్ కళ్యాణ్‌ను అడ్డుకోవాలని చూస్తే ఏం జరిగిందో ప్రజలు చూశారని అన్నారు. గుంటూరు లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లా డుతూ జోగి రమేష్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేకుంటే జనసైనికులు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను తొలగించి.. వైఎస్ విగ్రహం చుట్టు కంచె వేసి పోలీసుల పహారా పెట్టారని అన్నారు. నిసిగ్గుగా మంత్రులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, 120 అడుగుల రోడ్డు ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం లోనే లేదని... పోనీ రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా 120 అడుగుల రోడ్డు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. పోలవరం గురించి మాట్లాడడం చేతగాని అరగంట మంత్రి ఇప్పటం గురించి కేకలు పెడుతు న్నాడని... పవన్ కళ్యాణ్ సభకు స్థలం ఇస్తే నేరం చేసినట్లు మంత్రులు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. సొంత నియోజకవర్గంలో సమస్యలు పరిష్క రించలేని రోజా ఇప్పటం విషయంలో తగుదునమ్మ అంటూ ఎగేసుకొని వచ్చిందని... ఇప్పటం గ్రామానికి దారేటో తెలుసా రోజా అంటూ ఎద్దేవా చేశారు. అక్రమాలు, అవినీతి నగరి మొత్తం కోడై కూస్తున్న అది మరచి పవన్ కళ్యాణ్‌ని విమర్శించడం నీ స్థాయి ఏంటో తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అడపా మాణిక్యాలరావు, బిట్రగుంట మల్లికా, నారదాసు రామచంద్ర ప్రసాద్, ఆళ్ళ హరి, త్రినాధ్ మధు లాల్, గంగారాజు, దాసరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మానవాభివృద్ధిలో యునెస్కో క్లబ్స్ సేవలు గణనీయం

విశాలాంధ్ర-గుంటూరు : ప్రపంచ దేశాల ప్రజల విద్య సామాజిక శాస్త్రీయ అభివృద్ధి కోసం ఏర్పడిన యునెస్కో క్లబ్స్ దశాబ్దాలుగా కృషి చేస్తున్నాయని ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర సమాచార కమిషనర్ బీవీ రమణ కుమార్ అన్నారు. అంతర్జాతీయ యునెస్కో దినోత్సవం యునెస్కో క్లబ్ ఆఫ్ గుంటూరు రజతోత్సవాల కార్యక్రమం స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పద్మావతి కళ్యాణ వేదికపై ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతలు పారదోలకుండ యునెస్కో క్లబ్బుల స్థాపన లక్ష్యాలు నెరవేరవన్నారు. భారతదేశం ప్రపంచ కుబేరుల స్థానం కోసం పోటీ పడుతున్నా ఆర్థిక దిక్సూచిలో 132వ స్థానం, ఆకలి సూచీలో 107వ స్థానంలో ఉండటం బాధాకరమ న్నారు. రజతోత్సవాలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శుభా కాంక్షల సందేశం వినిపించారు. గుంటూరు యునె స్కో క్లబ్ అధ్యక్షులు రామనాథం పరమేశ్వరరావు అధ్యక్షత వహించగా స్టీల్ ప్రాజెక్ట్ విశ్రాంత సీఎండీ పి.మధుసూదన్, కాన్ ఫెడరేషన్ ఆఫ్ యునెస్కో క్లబ్స్ ఉపాధ్యక్షులు ఎస్ఎస్ మిశ్రా, సెక్రెటరీ జనరల్ యోగేష్ కుల శ్రేష్ఠ, డాక్టర్ బొల్లినేని కీర్తి, దీప్తి శర్మ ప్రసంగించారు. ఈ సందర్భంగా 13 మందికి యునెస్కో లీడర్స్ మెమోరియల్ అవార్డ్స్, 16 మందికి విశిష్ట సేవా పురస్కారాలు అందజేశారు. అమ్మ డాన్స్ కూచిపూడి అకాడమీ కళాకారులు ప్రదర్శించిన మా తెలుగు తల్లికి మల్లెపూదండ నృత్య ప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకర్షించింది.

తెలుగునాట గొప్ప తత్వవేత్త పోతులూరి వీరబ్రహ్మం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-గుంటూరు : తెలుగు నాట గొప్ప తత్వ వేత్త పోతులూరి వీరబ్రహ్మం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. ఈ నెల 12న సాయంత్రం నగరంలో ఉన్న జాషువా విజ్ఞాన కేంద్రంలో జరగనున్న 'సామాజిక తత్వవేత్త పోతులూరి వీరబ్రహ్మం-తాత్వికత'పై సెమినార్ ఆహ్వాన పత్రికను ఆయన ఆదివారం నగరంలోని మద్రాస్ కాఫీ హోటల్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కవి బి.విల్సన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలుగు నాట కులాధిపత్యంపై పోరాడిన తత్వవేత్తలలో పోతు లూరి వీరబ్రహ్మం గొప్పవాడని అన్నారు. ఈ సెమినా ర్‌కు పోతులూరి వీరబ్రహ్మం 8వ తరం ముని మన వడు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. పాండురంగాచార్యులు రాసిన 'పోతులూరి వీరబ్రహ్మం-తాత్వికత' పుస్తకాన్ని సెమినార్‌లో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. విద్యార్థి, యువజన మేధావులు కూడా పాల్గొంటారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లిటరేచర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కడియం జేమ్స్, ప్రధాన కార్యదర్శి బి.శ్యాంబాబు, కవి ఎస్ఎం సుభాని, నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు, గాయకులు జెట్టి బాబురావు, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌కు వైసీపీ నేతల సవాల్

విశాలాంధ్ర-మంగళగిరి : పవన్ కళ్యాణ్‌కు దమ్ముంటే ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిపై పోటీ చేసి గెలవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్ విసిరారు. 175 నియోజకవర్గాల్లోనూ ఏ పార్టీతోనూ పొత్తు లేకుండా సింగిల్‌గా బరిలోకి దిగాలన్నారు. నగరంలోని ఐబీఎస్ ప్రెస్‌క్లబ్ భవన్‌లో వారు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ కాపు సామాజిక వర్గాన్ని ఉద్ధరిస్తానని చెప్పుకుంటున్న పవన్ కళ్యాణ్ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ముద్రగడ పద్మనాభం ఆయన సతీమణిలపై దాడులు జరిగితే ఏం చేశారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఆర్కే నివాసం ఉంటున్న ప్రాంతం పొన్నూరు నియోజకవర్గంలో ఉందని మంగళగిరి నియోజకవర్గంలో లేదని ఆ మాత్రం పరిజ్ఞానం కూడా పవన్ కళ్యాణ్‌కు లేదని విమర్శించారు. ఇప్పటం గ్రామ అభివృద్ధికి పవన్ కళ్యాణ్ ప్రకటించిన రూ.50 లక్షల విరాళం ఎందుకు ఇవ్వలేదని ఇదేనా గ్రామ ప్రజలపై ప్రేమ అని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో వైసీపీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, వైసీపీ తాడేపల్లి మండల విభజన విభాగ అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేకా వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవా రంగం చాలా గొప్పది..

విశాలాంధ్ర-గుంటూరు : రాజకీయ రంగం కన్నా, సేవా రంగం చాలా గొప్పదని వైఎస్సార్‌సీపీ అధ్యాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. గుంటూరు నగరంలోని ప్రభుత్వ పెన్షన్‌దార్ల కళ్యాణ మండపంలో సంఘ సేవకురాలు సానికొమ్ము జ్యోతి రెడ్డి నిర్వహిస్తున్న ఆనందమయి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ద్వితీయ వార్షికోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఆకలి బాధలు పడేవారు లేరని సాయపడటం అంటే కేవలం అన్నం పెట్టడం మాత్రమే కాదని సామాజిక సమతుల్యం కోసం సీఎం జగన్ అనేక పథకాలను అమలు చేస్తున్నారని మాదిరెడ్డి అన్నారు.

సభాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ అండ్ హ్యాపీ రిసార్ట్స్ ప్రెసిడెంట్ అంబటి మధుమోహన కృష్ణ మాట్లా డుతూ కరోనా సమయంలో నిర్భాగ్యుల ఆకలి తీర్చిన వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకు రాలు సానికొమ్ము జ్యోతి రెడ్డి సేవలు మరువలేనివన్నారు. అఖిల్ గ్రూప్ ఆఫ్ కంపె నీస్ చైర్మన్ కందుల చందూ మాట్లాడుతూ ఒక మహిళ సేవా రంగంలో దూసుకువెళ్లడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము వేంకటేశ్వర రెడ్డి, హ్యూమన్ రైట్స్ విజిలెన్స్ సభ్యులు తనకంటి వేణు, సమాజ్ వాదీ పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు జగదీష్ యాదవ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం జ్యోతి రెడ్డిని ఘనంగా సత్కరించారు.

సంఘటితంగా ఉంటేనే సమస్యల పరిష్కారం

బాబురావుకు షీల్డ్‌అందజేస్తున్న కొండా రాజేశ్వరరావు

విశాలాంధ్ర, విజయవాడ (గాంధీనగర్) : వృత్తి పరంగా ఉన్న వారందరూ సంఘటితంగా ఉంటేనే సమస్యల సాధన సాధ్యమౌతుందని సీపీఎం నేత చిగురుపాటి బాబూరావు అన్నారు. అమరావతి కార్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తొలి వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం విజయవాడ ప్రగతినగర్ సుజనా భవన్‌లో జరిగిన మహాసభ నిర్వహించారు. ఈ సభకు అమరావతి కార్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.కె.నాగూర్ అధ్యక్షత వహించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అబ్దుల్ షరీఫ్ (సీనియర్ బాషామేస్త్రి) తొలుత అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీహెచ్ బాబూరావు మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీ వల్ల చేతివృత్తుల వారు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటోమొబైల్ రంగానికే తలమానికంగా ఉన్న విజయవాడ ఆటోనగర్‌ని సైతం నగరం నుంచి మార్చివేయాలని చూస్తుందని అలాంటి సమయంలో అమరావతి కార్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరికీ కూడా స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మెకానిక్స్ పట్ల పోలీసుల వేధింపు చర్యలను నిలిపివేయాలని కోరారు. నగర వ్యాప్తంగా ఉన్న కార్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ నూతనంగా షెడ్లు ఏర్పాటు చేసుకునేందుకు డ్వాక్రా గ్రూపు సభ్యులకు, పేదలకు అమలు చేస్తున్న పథకాల మాదిరిగా ఒక్కొక్కరికి పది లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, జనసేన కృష్ణా జిల్లా అఫీషియల్ స్పోక్స్ పర్సన్ మరీదు శివరామకృష్ణ, అసోసియేషన్ గౌరవ సలహాదారులు, సీనియర్ జర్నలిస్టు కొండా రాజేశ్వరరావు అమరావతి కార్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరికీ సభ్యత్వ నమోదు పత్రాలను, ఐడీ కార్డులను అందజేసి వారితో ప్రమాణ స్వీకారం (ప్రతిజ్ఞ) చేయించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి షేక్ సుభాని, కోశాధికారి కె సతీష్, ఉపాధ్యక్షులు అబ్దుల్ హాది, అబ్దుల్ రౌఫ్ భాషా , సహాయ కార్యదర్శులు ఎండి కరిముల్లా,వి నాంచారయ్య, కార్యవర్గ సభ్యులు ఏ సుబ్బారావు, ఎండీ రఫీ, ఎండీ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

మరుపురాని ప్రజా సంకల్ప పాదయాత్ర

విశాలాంధ్ర- గూడూరు: రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పెడన నియోజకవర్గ శాసనసభ్యులు మంత్రి జోగి రమేష్ ఆదేశానుసారం గూడూరు మండలం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజా సంకల్ప పాదయాత్రకు ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గూడూరు మండల అధ్యక్షులు తలుపుల . వెంకట కృష్ణారావు పూలమాలవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎం డైరెక్టర్ గొరిపర్తి వరలక్ష్మీ రవికుమార్, మచిలీపట్నం పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిమాగంటి నాగరాజు యాదవ్, గూడూరు గ్రామ సర్పంచ్ లింగం సులోచన రాణి, గూడూరు పార్టీ అధ్యక్షులు పోతన సుధాకర్, తలుపుల ఫణి, పిఎసిసి డైరెక్టర్ ఆకూరు శీను, పావురాల ఆంజనేయులు, కొండేటి శ్రీనివాసరావు, మోరాల ఆంజనేయులు, వేమూరి స్వామి, బీరం రాజా, లింగం విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : ఈ నెల 3 నుంచి 6 వ తేదీ వరకు నగరంలోని దీపక్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించినట్లు దీపక్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ పి.సురేష్‌కుమార్ తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ వైద్యశిభిరంలో 200 మందికి బిపి, షుగర్, బ్లడ్ గ్రూప్, ఈసీజీ టెస్టులు ఉచితంగా చేసి అవసరమైన వారికి మందులను ఇచ్చనట్లు తెలియజేశారు. ఈ వైద్యశిభిరాన్ని డాక్టర్ సుదేష్నా, సైకాలజిస్ట్ డాక్టర్ పద్దం జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలియజేశారు.

చేయి చేయి కలిపారు.. సమస్యను పరిష్కరించారు

విశాలాంధ్ర-వీరులపాడు: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెన్నారావు పాలెం గ్రామం వద్ద ఏనుగడ్డ వాగు కు భారీ గండి పడింది. ఈ గండి వలన సుమారు 600 ఎకరాలకు రైతుల రాకపోకలు నిలిచిపోయాయి. సమస్యను పట్టించుకోవాల్సిన అధికారులు ఎవరూ స్పందించకపోవడంతో రైతులు తామే సొంతంగా నిధులు సమకూర్చుకొని గండి పడిన ప్రదేశంలో మట్టిని ట్రాక్టర్ల ద్వారా తోలి సమస్యను పరిష్కరించుకున్నారు. దీనిని గ్రామస్తులు అభినందించారు.

లోకేష్‌తో టీఎన్‌టీయూసీ సభ్యుల భేటీ

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి నియోజకవర్గ టీఎన్‌టీయూసీ కార్యవర్గ సభ్యులు ఆదివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ నారా లోకేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ వనియోజకవర్గంలో తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్‌ను కార్మికులకు మరింత చేరువలోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యవర్గ సభ్యులు కష్టపడి పనిచేయాలని, అందుకు కావలసిన సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. కార్మికరంగాన్ని ప్రోత్సహించడంలో మంగళగిరి నియోజకవర్గం మార్గదర్శకంగా నిలవాలని అందుకు కావలసిన ప్రణాళికను, విధివిధానాలను రూపొందించుకోవాలని కార్యవర్గ సభ్యులకు ఆదేశించారు.